



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు 13



## ఓటరు జాబితా మ్యాపింగ్‌లో
# నిర్లక్ష్యం సహించం

- అలసత్వం వహిస్తే సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓల సస్పెన్షన్
- ఈ నెలాఖరు వరకు పురోగతి సాధించాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 22):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి హెచ్చరించారు. గురువారం జిల్లాలోని జిహెచ్‌ఎంసీ మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఓటరు జాబితా అనుసంధాన ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా మ్యాపింగ్

మిగతా 3లో

## కోట్ల విలువైన ప్రభుత్వ భూమి
# కబ్జాకు యత్నం



- నూతనకల్‌లో అక్రమ ప్రహరీ – చర్యలు లేవంటూ గ్రామస్తుల ఆగ్రహం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో సర్వే నంబర్ 711కు చెందిన కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదని, కొందరు అధికారులు మౌనంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో పేదలు చిన్నపాటి రేకులు వేసుకున్నా వెంటనే తొలగించే రెవెన్యూ అధికారులు, నూతనకల్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు మూడు ఎకరాల మేర అక్రమంగా కబ్జా చేసి

మిగతా 3లో

## మల్లన్న దీవెనలతో మూడు మున్సిపాలిటీల్లో
# గులాబీ జెండా ఎగరవేస్తాం..!
### మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



8లో



## భూ భారతీ పెండెన్సీ క్లియర్ చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 22) :** భూ భారతీ పెండెన్సీ క్లియర్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి పెండెన్సీ క్లియర్ చేయమని, మీ సేవ ఎస్‌ఎల్‌ఏ గడువు దాటిన పెండింగ్ కేసులు, ఎఫ్‌లైన్ పిటిషన్లు క్లియర్ చ ఏయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ప్రజల అవసరాలను తీర్చడానికి సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వభూముల పరిరక్షణ విషయంలో జీపీఎస్‌లు చాలా తీవ్రంగా వ్యవహరించాలని, పెండెన్సీ లేకుండా క్లియర్ చేయాలని తహసీల్దారుకు సూచించారు.

## రాగన్నగూడలో అక్రమంగా ప్రభుత్వ
# రేషన్ భవనాన్ని కూల్చివేసిన దుండగులు

- సంఘటన స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని చేతులెత్తేసిన అధికారులు
- అక్రమంగా భవనాన్ని కూల్చివేసిన దోషులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 22 ):** ప్రభుత్వ భవనాన్ని కూల్చివేసిన చర్యలు పట్టన్ని చందంగా మారింది ఆదిభట్ల సర్కిల్ అధికారులు తీరు. తొర్రూర్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడలో సుమారు ముప్పై సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ప్రభుత్వ రేషన్ భవనాన్ని బుధవారం సాయంత్రం

మిగతా 3లో

కాలినడకన పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు



# కాలినడకన తడ'బడి'...

- బడికి వెళ్లేందుకు పాదాలకు పనిచెబుతున్న విద్యార్థులు
- ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు
- చదువు కోసం చిన్నారుల పాట్లు
- చదువుకునేందుకు రెండు కి.మీ నడిచి వెళ్తున్న విద్యార్థులు
- ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలంటున్న తల్లిదండ్రులు
- పట్టించుకోని అధికారులు

3లో

# విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి : ఎస్సై రవీందర్ నాయక్

– న్యూగీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 22): విద్యార్థిదశ నుంచి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలని కొందుర్గు ఎస్సై ఎల్ రవీందర్‌నాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని న్యూగీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్‌నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి, లైసెన్స్ తీసుకున్న తరువాతే వాహనాలను నడుపాలని, అత్యుత్సహాంతో చిన్నారులు వాహనాలు నడిపితే, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు అవుతాయని, జిబ్రా క్రాసింగ్ ఉన్న చోటనే రోడ్డును దాటాలని, ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కార్లు నడిపే సమయంలో తప్పని సరిగా సీటు బెల్టును పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాల్‌రాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్‌లకు క్యారమ్, చేస్ పోటీలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి వీఆర్4యు గ్రూప్, శ్రీరామ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కలిసి పాఠశాల విద్యార్థులు మరియు వీఆర్4యు సభ్యులతో సహ సీనియర్ సిటిజన్‌లకు క్యారమ్ మరియు చెస్ పోటీలను నిర్వహించారు. శ్రీరామ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభమై ఈనెల 24వరకు జరుగుతాయని, రిపబ్లిక్ డే రోజు బహుమతులను అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ ప్రజలకు ఊరట.. - 102 బస్సు మళ్లీ రోడ్డెక్కింది!

**కొన్నేళ్లుగా నిలిచిన సర్వీసు పునఃప్రారంభం... విద్యార్థులు,ఉద్యోగులకు పెద్ద ఊపిరి**





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22): జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ 16వ సర్కిల్ పరిధిలోని బాలాపూర్ గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీరాయి. గతంలో బాలాపూర్ నుంచి ఉమెన్స్ కాలేజ్ (కోఠి) వరకు నడిచిన 102 నంబర్ బస్సు సర్వీసును గురువారం అధికారులు పునఃప్రారంభించారు. ఈ బస్సు సర్వీసును కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి లాంఛనంగా టికెట్ తీసుకొని ప్రయాణించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేవలం లాభనష్టాలనే ప్రాతిపదికగా తీసుకుని, ఆదాయం లేదనే సాకుతో 102 బస్సును నిలిపివేసిందని విమర్శించారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా కాలేజీకి వెళ్లే విద్యార్థినులు కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యమే లక్ష్యం, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశంసలు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లాభాపేక్ష లేకుండా ప్రజల సౌకర్యార్థం పని చేస్తోందని ఆయన కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కీలక రూట్‌ను పునరుద్ధరించడం అభినందనీయమని తెలిపారు. మహిళలకు మరింత వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఈ రూటులో కూడా అందుబాటులోకి రావడంతో మహిళలకు, విద్యార్థినులకు మరింత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. బస్సు పునరుద్ధరణకు సహకరించిన ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. బాలాపూర్ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాల్ లింగని జంగయ్య, ఎర్ర జైహింద్, పన్నాల రాజేందర్ రెడ్డి, కోలన్ తిరుపతిరెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, కృష్ణారెడ్డి, నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, గొరిగే శ్రీశైలం తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 102 బస్సు టైమింగ్స్ బాలాపూర్ ఉమెన్స్ కాలేజ్/సికింద్రాబాద్ వయా చంపాపేట్‌ఉదయం 7:20, బాలాపూర్ నుంచి కోఠీ ఉదయం 9:00, బాలాపూర్ నుంచి కోఠీ ఉదయం 10:35, బాలాపూర్ నుంచి సికింద్రాబాద్ మధ్యాహ్నం 12:40, బాలాపూర్ నుంచి కోఠీ పునఃప్రారంభమైన 102 బస్సుతో బాలాపూర్‌కు రవాణా సమస్యలు తీరనున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ పలువురు నాయకులు అన్నారు.

## లింక్‌రోడ్లతో ఎంతో మేలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మణికొండలో లింక్‌రోడ్లు మంజూరు చేసి రోడ్డు నిర్మించడానికి హెచ్ జి సి ఎల్ చర్యలు చేపడుతునన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ, నెక్నాంపూర్ వారికి ట్రాఫిక్ కష్టాలు తొలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, బుద్దొలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి కృషి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జనవరి 22) ఃమున్సిపల్ అభివృద్ధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల సహకార సంఘం మాజీ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు (కమలా నగర్ కాలనీ)లో గురువారం దేవర సమతావెంకట్‌రెడ్డి, బండారు శైలజా ఆగిరెడ్డి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఫిరోజ్, ఖదీర్‌పాషా, రఫీక్, మహ్మద్ ఆజం, బషీర్, సలీం తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచ్‌లకు ఎంపిడిఓ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 22): మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిలలో గతనెల 17న జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్నికల ద్వారా, ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా గెలుపొందినవారికి గురువారం మాడ్గుల మండలపరిషత్ సమావేశ భవనంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిఓ వేజన్నల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మిషన్‌భగీరథ ఏఈ గాలి శ్రీనివాస్, పిఆర్ ఏఈ కృష్ణయ్య, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్‌లను ఎంపిడిఓ శాలువాలతో సత్కరించి గ్రామాలలో ప్రజాసమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లు, పాలకవర్గసభ్యులంతా సమిష్టిగా కృషిచేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వశాఖల అధికారులంతా గ్రామపంచాయతి నూతన పాలకవర్గాలకు సహకరించి గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండ చూడాలని సూచించారు. అనంతరం మాడ్గుల మండలం కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపిడిఓను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భట్టు అనురాధకిషన్‌రెడ్డి, దుగ్గింపూడి మర్రెడ్డి, కాస సత్యనారాయణ, కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, నకిరెకంటి లక్ష్మమ్మబుచ్చమయ్య, ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి, ఎలగొండ్ల జగన్, సబావత్ జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పశు సంక్రాంతి జాతరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి ఆహ్వానం



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 22) నార్సింగి గ్రామంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే పశు సంక్రాంత్రి జాతరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఆహ్వానించిన వ్యవసాయ నార్సింగ్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న పశు సంక్రాంతి పండుగను నార్సింగ్ మార్కెట్ కమిటీ లో ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ పశు సంక్రాంత్రిలో వివిధ ప్రాంతాల నుండి నార్సింగి మార్కెట్ పాడి పశువులను తీసుకువచ్చి. క్రయ విక్రయాలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన తడ'బడి'...

**మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 22) :** మండలంలోని నోముల గ్రామ సమీపంలోని సీతారాంపేట్ గ్రామానికి చెందిన విద్యార్థులు రోజూ బడికి వెళ్లాలంటే 2కి.మీ నడవాల్సిందే, బడి నుండి ఇంటికి చేరుకోవాలంటే మరో 2 కి. మీ నడవాల్సి వస్తోందన్న మాట. సీతారాంపేట్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో 20 మంది విద్యార్థులు చదువుకోవడాని పక్కనే 2 కి.మీ దూరంలో ఉన్న నోముల గ్రామ ప్రాథమిక పాఠశాలకు చదువుకోవడానికి కాలినడకన వస్తున్నారు. విద్యార్థులు నడిచి వెళ్లే దారి డబుల్‌రోడ్డు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ప్రమాదాల బారిన పడే అవకాశం లేకపోలేదు. దీంతో విద్యార్థులు భయంభయంగా బడికి వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీశ్రీశ్రీ శివస్వామి ఆధ్వర్యంలో వనితా శంఖారావం

- సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి
- సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 22న

1,51,116 మంది భక్తులచే నిర్వహణ





**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 22):** వాసవి ఇంటర్నేషనల్ పరివార్ మహిళా విభాగ్ తెలంగాణ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్న వనితా శంఖారావం శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివస్వామి ఆధ్వర్యంలో సుమారు ఒక లక్షా యాభై వేల మందితో సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 22న ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు గురువారం శ్రీ విద్యాశంకరానంద స్వామి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ నగర పరిధి వనితా శక్తి మహిళలు సాయిబాబకు ప్రత్యేక పూజలు నిర్వహించి వనితా శంఖారావంలో మహిళలు అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ విద్యాశంకరానంద స్వామి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాడడం కోసం మనందరం పాటు పాడాలని పిలుపునిచ్చారు.లోక క్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని,స్త్రీలు శోభబాగ్యాలతో వెలుగొందుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి భాదలు కలగకుండా సుఖశాంతులతో ఉండాలని తలపెట్టిన మహత్తర కార్యక్రమమని తెలిపారు.వనితా శంఖారావం శ్రీ శైవక్షేత్ర వనితా ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ ధర్మ శిరోమణి అవార్డు గ్రహీత అయిత హైమ,మేనేజర్ విశ్వనాథుని కోటేశ్వరరావు నిర్వహణలో మణి ద్వీప వర్ణన,భగవద్గీత,శివ సహస్రనామ పారాయణాలు,హనుమాన్ చాలిసా పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు.పూజలో పాల్గొనే మహిళలకు పసుపు,కుంకుమ,పూజ పుస్తకం,పేపర్ ప్లేట్లు,మంచి నీరు కల్పిస్తున్నారని,ఇంటి నుండి పండ్లు,పూలు,గందం,కర్పూరం, తమలపాకులు,హారతి ప్లేట్లు స్వయంగా వెంట తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ అద్యక్షురాలు సమత,రాష్ట్ర ఉపాద్యక్షురాలు కె.క్రిష్ణవేణి,బుద్దానగర్ అద్యక్షురాలు ప్రభావతీ,జనరల్ సెక్రటరీ శోభారాణి,ట్రెజరర్ రమ్య,భాగ్య నగర్ ఉపాద్యక్షురాలు సంధ్య,మేడ్చల్ జిల్లా రెడ్డి మహిళ సంఘం అద్యక్షురాలు శ్రీలత రెడ్డి,సభ్యులు చైతన్య,ప్రేమలతా రెడ్డి,జ్యోతి,చందన,సంధ్య, శ్రీపద,పార్వతీలు పాల్గొన్నారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

*మొదటిపేజీ తరువాయి...*

దర్జాగా ప్రహరీ గోడ నిర్మించినా నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.ఈ భూమి ఇండస్ట్రియల్ ఏరియా జోన్‌కు ఆనుకుని ఉండటంతో మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉందని, అందుకే కబ్జాకోరులు ఈ ప్రభుత్వ భూమిపై కన్నేశారని స్థానికులు చెబుతున్నారు. ఈ సర్వే నంబర్‌లో మొత్తం 6.5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, గతంలో ఒక ఎకరాన్ని ప్రభుత్వం సబ్‌స్టేషన్‌కు కేటాయించింది. మిగిలిన సుమారు 5.5 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారి ప్రైవేట్ స్థలంతో పాటు ప్రభుత్వ స్థలంలో కూడా ప్రహరీ గోడ నిర్మించారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై గ్రామస్తులు స్థానిక ఎమ్మార్వోకు, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, ఫిర్యాదులపై రాతపూర్వక సమాధానం కూడా ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే నిర్వహించి, ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేసి, చుట్టూ ప్రహరీ నిర్మించి రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### సర్వే రిపోర్ట్ తర్వాతే చర్యలు : తహశీల్దార్ భూపాల్



ఈ వ్యవహారంపై తహశీల్దార్ భూపాల్ స్పందిస్తూ, "నూతనకల్ గ్రామంలోని 711 సర్వే నంబర్‌లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని గ్రామ నివాసి గతంలో మాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా సర్వేయర్‌కు సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఆదేశించాం. సర్వే రిపోర్ట్ వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాగన్నగూడలో అక్రమంగా ప్రభుత్వ రేషన్ భవనాన్ని కూల్చివేసిన దుండగులు

*మొదటిపేజీ తరువాయి...*

గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేసిన సంఘటన చోటు చేసుకుంది.1995వ సంవత్సరంలో నాటి సర్పంచ్ రొక్కం భీంరెడ్డి, నాటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే అయిన మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించిన ప్రభుత్వ భవనాన్ని గుర్తు తెలియనిఅక్రమార్కులు కొంతమంది ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా జెసిబీ సహాయంతో భవనాన్ని పూర్తిగా నేలమట్టం చేసి కూల్చివేశారు. కూల్చివేతకు గురైన ఇట్టి భవనంలో ప్రస్తుతం రేషన్ దుకాణం నిర్వహిస్తున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబందిత రెవిన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అక్రమంగా కూల్చివేతలు జరిపిన నిందితులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకాడటంలో ఆంతర్యామేమిటని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భవనానికే రక్షణ ఇవ్వని అధికారులు, సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని మండి పడుతున్నారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం సహించం

*మొదటిపేజీ తరువాయి...*

ప్రక్రియలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా చివరి స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రత్యేక శ్రద్ధతో పనులు పూర్తిచేసి గణనీయమైన పురోగతి సాధించాలని సూపర్‌వైజర్లను ఆదేశించారు. సూపర్‌వైజర్లు తమ తమ బీఎల్‌ఓలతో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వారిదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యాపింగ్‌లో సింగిల్ డిజిట్ శాతం మాత్రమే నమోదవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య, వ్యక్తిగత కారణాలతో హాజరు కాని బీఎల్‌ఓల స్థానంలో చురుకుగా పనిచేసే సిబ్బందిని వెంటనే నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఎఈఆర్‌ఓలు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్‌వైజర్లు,




బీఎల్‌ఓలకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని, కాగితాల పరంగా కాకుండా వాస్తవ స్థాయిలో మ్యాపింగ్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే సస్పెన్షన్‌కు వెనుకాడబోమని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ఝకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దారు సీతారామ్, ఏఈఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- మసీదుల సమస్యలపై సానుకూల స్పందన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 22):** రంజాన్ పవిత్ర మాసం 2026 సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేష్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి జి. కాంతమ్మ, ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్లు స్వామి నాయక్, చంద్ర శేఖర్, పవన్ కుమార్‌లతో పాటు వివిధ సంబంధిత శాఖల అధికారులు, మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్






మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు శాంతియుతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులను ఆదేశించారు. మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, వీధి దీపాలు, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో మత పెద్దలు తమ తమ మసీదులకు సంబంధించిన సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మసీదుల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని వారు కోరగా, సంబంధిత అభ్యర్థనలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖకు సమర్పించాలని సూచించారు. వాటిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.రంజాన్ పవిత్ర మాసంలో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

▶▶ కందుకూరు సీఐ కె.సీతారాం. ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు ▶▶ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 22):మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కందుకూరు సీఐ కె.సీతారాం. ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు సురక్ష అభియాన్ రహదారి భద్రత అభయాన్ కార్యక్రమంలో గురువారం కందుకూరు మండల కేంద్రంలో ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. దేశంలో ఎక్కడ చూసిన ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంటుందని, ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మృత్యువాత పడుతున్నారని ప్రయాణికులకు తెలిపారు.దీనికి ప్రధానకారణం వాహనాలు అధికవేగం, మద్యం సేవించి నడపడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.మద్యం సేవించి నడపడం వల్ల చట్టపరమైన చర్యలు,శిక్షలు ఉంటాయని ప్రజలు వివరించారు.కారు, మోటార్ సైకిల్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, రాంగ్‌రూట్‌లో వె ల్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్, అధికవేగం,ట్రిపుల్ రైడింగ్ చేయడంతో జరిగే తీవ్ర పరిమాణాలను వివరిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, జైలు శిక్ష పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే హత్యకు సమానం కాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఉద్యోగులైతే కోర్టు శిక్షపడిన సందర్భంగా విధుల నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు.సురక్షితంగా రోడ్డు దాటడం,లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించి, విజువల్స్, పోస్టర్లు, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు.. ఈనెల 25వ తేది వరకు గడువు పొడిగింపు

▶▶ ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష, సద్వినియోగం చేసుకోవాలి

▶▶ హైదరాబాద్, రంగారెడ్డి రీజినల్ కోఆర్డినేటర్ కె. నాగార్జున

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 22) : తెలంగాణ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాశాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, 6వ తరగతి, 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న (బాక్‌లాగ్) సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును పొడిగించినట్లు హైదరాబాద్, రంగారెడ్డి రీజినల్ కోఆర్డినేటర్ కె. నాగార్జున తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లుచెప్పారు. ఆసక్తిగత అభ్యర్థులు తమ తమ సమీపంలోని మీసేవ కేంద్రాల్లో, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిబ్రవరి 22, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం బోధనం అందించే ఈ గురుకులాల్లో చేరాలనుకునే అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం tgcet.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

## వెబ్‌సైట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 22) : జిల్లాలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యను అభ్యసించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. టిజిఎంఆర్‌ఇఐఎస్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఆసక్తిగల విద్యార్థులు ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు తమ పేర్లను tgmreistelangana.cgg.gov.in లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్ని ఆధునిక మౌళిక వసతులత పాటు ఐఐసీ, జేఈఈ, నీట్, ఎంసెట్, సీఎల్ఏటి, యుపిఎస్సీ, ఎన్‌డీఏ వంటి పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని తెలి పారు. ఈ అవకాశాన్ని మైనారిటీ, మైనార్టీయేతర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యువో నవీన్‌రెడ్డి, రిజినల్ లెవల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్స్ పోలోజు బాలరాజు, జ్యోతి రెడ్డి, పకీర, వజ్రమ్మ, చందర్‌రెడ్డి, నిర్మల, శ్రీనివాస్, వనిత, రజిని, అనేష, ప్రియాంక, తదితరులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయం చేయం,అభివృద్దే లక్ష్యం: కేఎల్ఆర్

▶▶ జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లలో సత్తా చాటాలి ▶▶ జల్‌పల్లి,పహాడీషరీఫ్,షాహీన్ నగర్ డివిజన్ల నేతలతో కేఎల్ఆర్ చర్చ



జల్‌పల్లి , మేజర్ న్యూస్ (జనవరి 22):ఓటు బ్యాంకు రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్ ను కేఎల్ఆర్ కోరారు.జల్ పల్లి మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయటం వల్ల జల్ పల్లి, ఫహాడీషరీఫ్, షహీన్ నగర్ డివిజన్లుగా విభజన జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కార్యాలయంలో 3 డివిజన్ల నాయకులతో ప్రత్యేకంగా కేఎల్ఆర్ భేటీ అయ్యారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ స్థానాల్లో నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని చేయాలని కిచ్చెన్న సూచించారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కో- ఆర్డినేటర్స్, కమిటీ సభ్యులు కలిసి కట్టుగా బూత్ స్థాయిలో పని చేయాలని చెప్పారు. ఓట్ చోరీ కాకుండా ఓటర్ల లిస్ట్ ను పరిశీలించాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.ఓటర్ల లిస్ట్ పేజీకి ఒకరిని ఇన్చార్జిగా నియమించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా పరిశీలించాలని చెప్పారు.ఏ డివిజన్ నాయకుడు అదే డివిజన్ లో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలని మైనార్టీ నాయకులకు, కో- ఆర్డినేటర్స్ కు పలు సూచనలు చేశారు.గత పాలకుల మాదిరిగా ఓటుబ్యాంకు రాజకీయాలు చేయకుండా, జల్ పల్లి, షహీన్ నగర్, ఫహాడీషరీఫ్ డివిజన్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేఎల్ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్దికి సహకరించండి : సర్పంచ్ వినోద్ నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 22): గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహకరించలని పడమటి తండా సర్పంచ్ వినోద్ నాయక్ అన్నారు. గురువారం జిహెచ్ఎంసీలోని తుక్కుగూడ లో కె ఎల్ఆర్ క్యాంపు కార్యాలయంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ..గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధికి సహకరించలని కోరారు. కెఎల్ఆర్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పుగడ్డ తండా సర్పంచ్ నేనవత్ రాజు నాయక్, మాజీ జడ్పీటిసి ఈశ్వర్ నాయక్,నాయకులు పాండు నాయక్,భాస్కర్ నాయక్, నరేందర్ నాయక్ గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

**- పెద్ద ఎలికిచర్లా సర్పంచ్ సోనీ శేకర్...**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:22): గురువారం నాడు ఉదయం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సోనీ శేకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మా గ్రామపంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఎలాంటి అభివృద్ధి పనులు ఉన్నా ఆ పనులను పూర్తి చేస్తామని సర్పంచ్ సోనీ శేకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ చ్. ఎం. శ్వేత, అమ్మధర్మ పాఠశాల చేర్మేన్ విజయ లక్ష్మి, సుప్రీత , శోబా రాణి, రాహుల్, ఉప సర్పంచ్ గుడిసె బాల్ రాజు, మరియు వార్డు సభ్యుల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్వేత, ఉపాధ్యాయ బృందం సర్పంచ్ పాలక వర్గాన్ని శాలువాలతో సన్మానించారు.

## పేదల పెన్నిధీ ఎమ్మెల్యే శంకర్

**ఎస్ హెచ్ జి. పెడ రేషన్ బిల్డింగ్ మంజూరు.**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:22): మండల పరిధిలోని దర్యా తండా గ్రామ పంచాయతీ లో నీ నంద్యా తండాకు పెడ రేషన్ బిల్డింగ్ 10 లక్షల రూపాయలు స్థానిక ఎమ్మెల్యే శంకర న్న మంజూరు చేసిన ట్టు సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. మా తండాల తరుపున ఎమ్మెల్యే శంకరన్న కు, చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శంకరన్న మా గ్రామపంచాయతీ కి అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శంకరన్న తెలిపినట్టు సర్పంచ్ చందు నాయక్ తెలిపారు.

## ఉపాధిహామీ చట్టం పేరు మార్చడం సరికాదు

★ కాంగ్రెస్ నాయకులు, నోముల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు యంపల్ల తిరుమల్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 22) : పేదలకు అన్నం పెట్టే జాతీయ మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం పేరును మార్చాలని చూడటం సరైందికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు యంపల్ల తిరుమల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నోములలో సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందన్నారు. దేశంలో ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పేరును తొలగించి వికసిత్ భారత్ జి రామ్ పేరు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అనే పేరును కొనసాగించాలన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

- ఐదో తరగతి ప్రవేశాలు, 6వ, 9వ తరగతి బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి మరో అవకాశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 22):** తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుల గడువును పొడిగించినట్లు హైదరాబాద్ మరియు రంగారెడ్డి రీజియన్ రీజనల్ కోఆర్డినేటర్ కె.నాగార్జున రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలోని గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశాలకు, అలాగే ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని ఆయన వివరించారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీని జనవరి 21 నుంచి జనవరి 25, 2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాల ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22, 2026 (ఆదివారం) నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు. ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన అందించే గురుకుల విద్యాలయాల్లో చేరదలచిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ tgcet.telangana.gov.inను సందర్శించాలని సూచించారు.

# తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రెడ్డి

- రిలీవ్ ఐన పాత కమిషనర్
- పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా
- కొత్త కమిషనర్ వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 22):** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కమిషనర్ గా పి మధుసూదన్ రెడ్డి గురువారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన యాదగిరి రిలీవ్ అయ్యారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున మున్సిపల్ కమిషనర్స్ ను ప్రభుత్వం రెండు రోజుల క్రితం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే యాదగిరి బదిలీ పైన వెళ్లారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ మధు సుదన్ రెడ్డి మాట్లాడుతూ....తాండూరు పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతా అని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య ల పరిస్కారం కోసం కృషి చేస్తా అన్నారు.మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహిస్తాం అని అన్నారు. మున్సిపల్ అధికారులు కొత్త కమిషనర్ కు స్వాగతం పలికి పాత కమిషనర్ ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మేనేజర్ నరేందర్ రెడ్డి, డీ ఈ ఈ మణిపాల్, ఏ ఈ ఖాజా ఉషన్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఇండోర్ క్రీడలు

- పోటీల్లో పాల్గొన్న 26 ప్రైవేట్ పాఠశాలలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాధికారి, ట్రస్మా రాష్ట్ర కోరు కమిటీ సభ్యులు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 22):** విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో అవసరమని వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు. ట్రస్మా వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రెండు రోజులపాటు ఇండోర్ గేమ్స్ ను శ్రీ వివేక వాణి విద్యాలయం లో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలో వికారాబాద్ నియోజకవర్గం నుండి 26 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ బాబు సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు, శారీరిక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులు సెల్ఫోన్లను వాడకూడదని, సెల్ ఫోన్ వలన జ్ఞాపకశక్తి తగ్గుతుందని అదేవిధంగా కండ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు మీ పిల్లలను వందకు వంద మార్కులు రావాలని కోరుకోవడం కంటే అన్నిట్లోనూ 80-90 శాతం మార్కులు వచ్చిన 100 వచ్చినట్లేనని ఆయన తెలిపారు. అనంతరం ట్రస్మ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం. నాగయ్య



మాట్లాడుతున్న ఎంఈఓ బాబుసింగ్

మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా సమాజం మీద అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేడు ఏఐ లాంటి సాంకేతిక పరిజ్ఞానాలు రావడంతో అందుకు తగ్గట్లుగా విద్యార్థులు పాఠశాల దశ నుంచే సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా క్రీడల పట్ల కూడా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండోర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షుడు నా. వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వీ. ప్రకాష్ చారి, పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సుధీర్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టపహాడ్‌లో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు..

- బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశాచార్యులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 22):** కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్‌లో కొలువైన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు రేపటినుండి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశాచార్యులు, కార్యనిర్వహకులు రాఘవేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొదటి రోజు శనివారం ఉదయం, సుప్రభాతం, అఖండ దీపారాధన, కళశారాధన, శ్రీ గణపతి పూజ, నవగ్రహ పూజ, శ్రీ సీతారామ, శ్రీ హన్‌మన్, శ్రీ గాయత్రీ దేవి, శివలింగ పూజ, నాగదేవత, రేణుక ఎల్లమ్మ దేవత, శ్రీ వీరహన్ మాన్, శ్రీ గురుదత్తా, సర్వదేవతా పూజలు, ధ్వజారోహణములు నిర్వహించి రాత్రికి పల్లకిసేవా, భజనలు, సత్సంగములు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. 2వ రోజు మాఘ సప్తమి ఆదివారం ఉదయం సుప్రభాతం, సర్వదేవతా



పూజలు, హవనము, మధ్యాహ్నము శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించి రాత్రికి పల్లకిసేవా, భజనలు, సత్సంగములు, సాంస్కృతిక కార్యక్రవములు జరుగును. తెల్లవారుజామున రథోత్సవము నిర్వహించనున్నారు. 3వ రోజు అష్టమి సోమవారం ఉదయం సుప్రభాతం, మహాపూజలు, సాయంత్రం

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు..**
**--ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశాచార్యులు**



శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశాచార్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామ న్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పల్లకిసేవా శకటోత్సవం (బండ్లు తిరుగుట) చక్రతీర్థం, మంగళహారతితో కార్యక్రమంతో సమాప్తం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పేద కుటుంబాలకు అండగా నిలవడమే మా లక్ష్యం: సామల సందీప్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :** పేద ప్రజలను ఆదుకోవడం, అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎస్వైఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన కోరుబోతు శేఖర్ ఇటీవల మృతి చెందగా, వారి



కుటుంబానికి ఎస్వైఆర్ ఫౌండేషన్ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని బలహీన వర్గాలకు చేయూతనివ్వడం మానవతా బాధ్యత అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సామాజిక బాధ్యతతో ఎస్వైఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎస్వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీమ్ ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు

- ఉమ్మడి రాష్ట్రం మొదలు ప్రత్యేక తెలంగాణ వరకు నిరుపేదలకు ఇండ్లు మంజూరుచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులంతా ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు పూర్తిచేసి బిల్లులు పొందాలి : ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 22): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నదని మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు నిరుపేదలకు ఇండ్లు మంజూరుచేసిన, చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్కపల్లి గ్రామానికి చెందిన సీత లక్ష్మమ్మ, బిక్కయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను గురువారం స్థానికులతో కలిసి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి పరిశీలించారు.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నదన్నారు. లబ్ధిదారులంతా ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తిచేసుకొని ఇంటి నిర్మాణ పురోగతినిబట్టి ప్రభుత్వం బిల్లులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారు సీత లక్ష్మమ్మ బిక్కయ్య, నాయకులు సీత వెంకటేష్, సీత పవన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 22): కందుకూరు మండలం దెబ్బడగూడలో శివరామాంజనేయ దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా శివపార్వతులు కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ మండపంలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ, అర్చకులు కల్యాణ వేడుక శాస్త్రోకంగా నిర్వహించారు. స్వామివారి క ల్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు జంగారెడ్డి, ముఖ్య కమిటీ సభ్యులు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్ట రాజేందర్‌రెడ్డి, కల్యాణం కళ్లెం సంతోష రవికాంత్‌రెడ్డి, గంగుల సుమిత్ర అంజిరెడ్డి దంపతులు కల్యాణం నిర్వహించారు.

## సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్‌కు పితృవియోగం

★నివాళ్లు అర్పించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 22): రంగారెడ్డి జిల్లా సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ తండ్రి దుబ్బాక పెంటయ్య గత కొంతం కాలంగా ఆనారోగ్యం బాధపడుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ గ్రామానికి చేరుకుని బౌతికకాయానికి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళ్ల అర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య,రాష్ట్ర నాయకులు డిజి నర్సింహరావు,సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినీలకు అండగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 22) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ డివిజన్ కు చెందిన సాయిరాం గౌడ్ గత సంవత్సరం మరణించడంతో వారి కుటుంబం ఆర్థికంగా క్షీణించడం వలన . ఆయన కుమార్తెలు వైష్ణవి, సుభాషి నిలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారి బంధువులు గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి వైష్ణవి సుభాషినిల చదువుకి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యార్థినిలు చదువుకోవడానికి కీసర బాలిక ప్రభుత్వ హాస్టల్లో సీటుని ఇప్పించారు. తండ్రి లేని పిల్లల భవిష్యత్తుకు సహకరించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని తల్లి అపర్ణ వారి బంధువులు శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్ లు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## చేవెళ్ల చైర్మెన్ పీఠం బీజేపీదే :మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 22) ఃచేవెళ్ల మున్సిపల్ చైర్మెన్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటామని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డుకు సంబంధించిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలుగు శ్రీనివాస్, బంటు జనార్ధన్, బంగారు శివకుమార కావలి భార్గవ్, రుషి కుమార్, శివసాయి, గుడిసె మహేందర్, తుప్పరి నరేందర్, దాసరి వెంకటేష్‌లు సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపల్‌ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శర్వలింగం, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జయసింహారెడ్డి, పల్గుట్ట బాలయ్య తదితరులు ఉన్నారు.

## చంద్రాయన్‌పల్లిలో నూతనంగా విద్యుత్ స్థంభాల ఏర్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 22): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక దర్గా నుండి గ్రామంలోని గడుసు సాయిబాబు ఇంటి వరకు నూతనంగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటుచేశారు. గతంలో ఇక్కడ విద్యుత్ స్థంభాలు లేక ప్రజలు రాత్రిపూట క్రిమికీటకాలు, చీడపురుగుల బెడదతో పాటు విద్యుత్ సమస్యలతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న సర్పంచ్, పాలకవర్గసభ్యులు సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి నూతనంగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటుచేయించి వైరింగ్ పూర్తిచేయించారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతి పాలకవర్గానికి, విద్యుత్‌శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవ్వారి జ్యోతిపాండు, వార్డుసభ్యులు గడుసు అరుణదాస్, శేఖర్ , మెండే సురేష్, ఎలసాని యాదిరెడ్డి, సాలమ్మ, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు కసిరెడ్డి కొండల్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఆమనగంటి రాంరెడ్డి, రాజశేఖరరెడ్డి,గడుసు తానయ్య(అక్తర్), మెండే యాదయ్య, పడాల బలరాం, గడుసు శ్రీనివాస్, ఎర్రయ్య, లక్ష్మయ్య, అంజయ్య, పెద్దయ్య, జెనిగల తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభలో ప్రతి ఒక్క హిందూ పాల్గొనాలి మొండే నాగేష్ యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 22) జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభకి నార్సింగి సర్కిల్ లోని ప్రతి ఒక్క హిందువు పాల్గొనాలని పిలుపునిచ్చిన నార్సింగి బిజెపి అధ్యక్షులు మొండే నాగేష్ యాదవ్.. గురువారం నార్సింగి సర్కిల్ పరిధిలోని కోకాపేట్ కమ్యూనిటీ హాల్ లో జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ కార్యక్రమం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరంలో అక్రమంగా లక్షలాది మంది బంగ్లాదేశీయులు రోహింగ్యాలు చొరబడి జీవిస్తున్నారని. వారందరినీ గుర్తించి తక్షణమే మన దేశం నుండి తరిమికొట్టాలని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించే జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభకు ప్రతి ఒక్క హిందూ పాల్గొని మన దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ కన్వీనర్ వై. శ్రీధర్, అంజన్ కుమార్, నరేందర్ రెడ్డి, పాపయ్య, రవికాంత్ రెడ్డి, బీరప్ప,ఇందిరా,బిక్షపతి, బుచ్చిరెడ్డి, శివరాజ్, జయపాల్ రెడ్డి,నాగేష్,బ్రహ్మచారి, అనిల్, కుమార్ లక్ష్మి, అనిత, సురేందర్, చెన్నయ్య శేఖర్ అప్ప, అరవింద్ కృష్ణ, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పాట్లు

- యూరియా కోసం బారులు తీరిన రైతులు, మహిళలు
- రైతులందరికి సరిపడా యూరియా అందించాలని రైతుల డిమాండ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 22) : యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ వద్ద రైతులు యూరియా కొరకు భారీగా బారులు తీరారు. పిఏసిఎస్ కు ఒక లోడు యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడటంతో కాసేపు తోపులాట చోటు చేసుకుంది. నాలుగు రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని, ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరికి ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడంతో అవి సరిపోవడం లేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు.



## అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో వైభవంగా 21వ వార్షికోత్సవ పూజలు

- రెండో రోజు మహా చండీ హవనం, లక్ష పుష్పార్చనతో భక్తుల సందడి





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :** జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో 21వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నాడు రెండవ రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి దేవికి నిత్య పూజలు, మహా చండీ హవనం, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన వంటి పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు నాబోతు సిద్ధి రాములు గుప్తా, చెన్నమనేని వెంకటరావు, జోగినపెల్లి మోహనరావు, పానుగంటి నరసింహ రావు, గాలి బిక్షపతి, కార్తిక్ పంతులు, కౌశిక్ పంతులు, ప్రసాద్, ప్రమోద్, వేణుగోపాల్, రామ్మూర్తి, నాగరాజ్?తో పాటు పురోహితులు పాల్గొన్నారు. అమ్మవారి కృపతో భక్తులందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## పారిశుద్ధ సిబ్బందికి దుస్తుల పంపిణీ : చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్

- చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం



**కీసర, మేజర్ న్యూస్(జనవరి,22):** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీహెచ్?ఎంసీ కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్, చీర్యాల గ్రామానికి చెందిన పారిశుద్ధ సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ,.. పట్టణ పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ సిబ్బంది సేవలు అమూల్యమైనవని, వారి సంక్షేమమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్, ధర్మకర్త శ్రీహరి గౌడ్, హరి గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పారిశుద్ధ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేయడం ద్వారా ట్రస్ట్ సామాజిక బాధ్యతను చాటిందని స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**పరిగి మేజర్ న్యూస్ (జనవరి 22):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాల ముఖ్య మని, పార్టీలకతీతంగా పని చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం పరిగి మండలం లోని బి ఎడ్ కళాశాల లో కొత్తగా ఎన్నికైన కుల్కచెర్ల, దోమ, పూడూర్, పరిగి, చౌడా పూర్ మండలాలకు సంబంధించిన 157 మంది సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీ పాలన, విధులు,అభివృద్ధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.... గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సర్పంచ్‌లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్‌లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణలో భాగంగా క్షుణ్ణం గా అవగాహన చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2018 చట్టం లో ఉన్న అన్ని అధికరాలపై పూర్తి అవగాహన కలిపించు కోవాలని, ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ, చీరల పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు.గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. ప్రతీ గ్రామం శుభ్రంగా ఉంచాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహనకల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్‌లకు అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, యంపిడిఓలు వినయ్ కుమార్, హరి ప్రియ, డివిజనల్ పంచాయతీ అధికారులు, యంపిఓలు, నూతన సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణ భద్రత- 'అరైవ్ అలైవ్-2026' లక్ష్యాన్ని సాధించాలి

- సీఐ ఆంజనేయులు
- నాగారంలో కీసర పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం




**కీసర, మేజర్ న్యూస్(జనవరి,22):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మక 'అరైవ్ అలైవ్--2026' ప్రాజెక్టు, డీజీపీ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, ప్రజల్లో రోడ్డు భద్రతపై సామూహిక అవగాహన పెంపొందించేందుకు నాగారం నేషనల్ మార్ట్ వద్ద కీసర పోలీసులు దే-7అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివ శంకర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. షాపింగ్‌కు వచ్చిన ప్రజలు, వ్యాపారస్తులు, వాహనదారులు, కుటుంబ సభ్యులు, దుకాణదారులు, వెండర్లు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, పాదచారులు జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించాలని పోలీసులు సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, తప్పు మార్గాల్లో డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రాణనష్టం, ఆర్థిక నష్టాలను నిజ జీవిత ఉదాహరణలతో వివరించారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే 112 ఉచిత అత్యవసర సేవల నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, ప్రమాదం జరిగిన తొలి గంట అయిన 'గోల్డెన్ అవర్'లో సహాయం అందితే ప్రాణాలు కాపాడవచ్చని అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ చట్టం, హిట్ అండ్ రన్ కేసుల్లో మోటార్ వాహన ప్రమాద బాధితులకు అందే పరిహార పథకం వివరాలను కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వ్యక్తం చేసిన సందేహాలకు పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు, జరిమానాలు, సురక్షిత డ్రైవింగ్ విధానాలు, అత్యవసర సహాయం పొందే విధానంపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ, "ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి" అని పిలుపునిచ్చారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 22):** నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చెరువు ముందలి తండా (ఏ) సర్పంచ్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముందలి తండా (ఏ)లో హన్య నాయక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.28వేలు ఎలసి లెటర్‌ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు.స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లోక్య నాయక్, తోఫ్య నాయక్, నిల్యా నాయక్ తండవాసులు పాల్గొన్నారు.



# మైనారిటీ విద్యార్థులకు శుభవార్త

▶▶ అడ్మిషన్ల వెబ్‌సైట్ ప్రారంభించిన విజయేందర్ రెడ్డి ▶▶ ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ఆన్‌లైన్ దరఖాస్తులకు శ్రీకారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 22)ః తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు వెబ్‌సైట్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రవేశాలపై అవగాహన కల్పించే కరపత్రాలు , బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం ఆధ్వర్యంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఐదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ప్రభుత్వం నిర్దేశించిన వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ:

మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆధునిక మౌలిక వసతులతో పాటు ఐఐటీ, జేఈఈ, నీట్, ఈఏఎంసెట్, క్లాట్, యూపీఎస్సీ, ఎన్డీఏ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీతో పాటు మైనారిటీ కాని విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. మేడ్చల్ ప్రిన్సిపాల్ ఎం. కృష్ణతో పాటు బాలానగర్ బాలుర, శేరిలింగంపల్లి, మేడ్చల్, ఉప్పల్, కుత్బుల్లాపూర్ బాలికల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలను గడప గడపకు చేరేలా ప్రతి కార్యకర్త సైనికులవలె పని చేయాలి : ఎంపీ అనిల్ కుమార్ యాదవ్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 22) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరేలా కార్యకర్తలు సైనికులవలే పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గ సర్పంచులకు జరుగుతున్న సన్మాన కార్యక్రమానికి వెళ్తున్న ఆయన కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మార్గమధ్యంలోని ఆమనగల్లు పట్టణం లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవుమున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ లను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులకు టికెట్ల కేటాయింపు లో ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని రాబోవు 10 సంవత్సరాలలో ఎంతో మార్పు చెందుతుందని పేర్కొన్నారు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మంగ్లీ రాములు, కర్ణాకర్ గౌడ్, నాయకులు గుర్రం కేశవులు, మానయ్య, కాయితి చెన్నారెడ్డి, రచ్చ శ్రీరాములు, కాలే మల్లయ్య, మహేష్, వెంకట్ రెడ్డి,ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, ప్రసాద్, రాఘవేందర్,అలీమ్, నాజర్ రమేష్, రమేష్, శ్రీను నాయక్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ (మెయిన్) 2026 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

▶▶ ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

▶▶ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 22)ః జెఈఈ (మెయిన్)?2026 పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉప్పల్, ఫిర్జాదిగూడ, మేడిపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన జెఈఈ (మెయిన్)?2026 పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,... పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు తీసుకురావద్దని స్పష్టంగా ఆదేశించారు. అలాగే కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ షాపులను మూసివేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్‌ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో కూడిన మెడికల్ టీమ్ ఏర్పాటు చేశారా? 144 సెక్షన్ అమలు జరుగుతోందా అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# ప్రజల సమస్యలపై పాదయాత్ర




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన మీ సమస్య మా భాద్యత, ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా నార్సింగ్ రోడ్డు వినాయకనగర్, కూలీ కుతుబ్ షాయి కాలనీ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 70 ఏళ్ల వృద్దురాలు అనారోగ్య రీత్యా తమ కుటుంబ సభ్యుడు ఆసుపత్రికి తీసుకెళ్తే నాలుగు లక్షలు ఖర్చుయి ప్రభుత్వాలు చెప్పె ఆరోగ్యశ్రీ లేదా ఆయూష్మాన్ భారత్ లాంటి పథకాలు సరిగ్గా అందక కే వలం సిఎం. రిలీఫ్ పండ్ నుండి కేవలం 45వేలే నోచుకొని మిగిలిన అప్పు తీర్చడం కోసం అనేక ఇబ్బందులు పడుతుందని అన్నారు. అంతే కాకుండా రోడ్లు, డ్రైనేజి, కరెంటు ప్రాప్లమ్స్‌తో ఇబ్బందులు తొలగించాలని అధికారులను బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందెలక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, జైరామ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, హుసన్, బాలక్రిష్ణా, రేఖ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మహా పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు అన్నదానం





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 22): కొందుర్గు, జిల్లేడ్–చౌదరిగూడ మండలాల నుంచి శ్రీశైలంకు మహాపాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు కొందుర్గు సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉప్పునుంతల మండల కేంద్రానికి గురువారం చేరుకున్న ఉమ్మడి కొందుర్గు మండలం శివస్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, శివస్వాములకు సర్పంచ్ ప్రభాకర్ స్వయంగా వడ్డించి, గురుస్వామి భూపాలాచారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో గురుస్వాములు కొండి యాదయ్య, ఈసరి సత్యనారాయణ, యాదవరెడ్డి, కొందుర్గు గ్రామస్థులు డి శేఖర్, సాయికులకర్ణి, చిన్నరాజు గౌడ్, గణేష్, శివస్వామలు పాల్గొన్నారు.

# మల్లన్న దీవెనలతో మూడు మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం..!

★ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 22)ః శ్రీ మల్లిఖార్జున స్వామి వారి (మల్లన్న) దీవెనలతో మేడ్చల్ నియోజకవర్గం లోని మూడు చింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో జరిగిన మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ..శ్రీ మల్లిఖార్జున స్వామి దీవెనలతో మేడ్చల్ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయ దంక మోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోనె హరి మోహన్ రెడ్డి, ఉడతల బలరాం గౌడ్, వంగా వెంకట్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు,యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మణికొండలోని శ్రీ గాయత్రి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 24వ తేది నిర్వహిస్తుండడంతో స్కూల్ యాజమాన్యం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కి ఆహ్వానం అందజేసి హాజరుకావాలని కొరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, నాయకులు బషీర్, సీతారాం దాస్, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పులకుమార్ పాల్గొన్నారు.

## పోచారం డివిజన్‌లో నీటి బిల్లుల పెనుభారం

- మిశ్రమ నీటి సరఫరాతో ఇబ్బందులు
- హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులకు మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వినతి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :** జిహెచ్ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలో మంచినీటితో పాటు బోర్ నీటిని కలిపి సరఫరా చేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో నీటి బిల్లులు అకస్మాత్తుగా పెరిగి పేద కుటుంబాలను భయాందోళనకు గురిచేస్తున్నా యని పేర్కొన్నారు. గురువారం నాడు నారపల్లి హెచ్‌ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ సునీల్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎస్ఎంఎస్‌ల ద్వారా రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు, ఇంకా ఎక్కువ మొత్తాల్లో నీటి బిల్లులు చెల్లించాలంటూ సందేశాలు రావడం అన్యాయమని తెలిపారు. తక్షణమే అధిక నీటి ఛార్జీలను తగ్గించి, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి కూడా వినతి పత్రం అందజేశామని, అధికారులు సానుకూలంగా స్పందించారని కొండల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాషం లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జుంటుపల్లి ప్రాజెక్టులో రొయ్య పిల్లల విడుదల

**జుంటుపల్లి పగిడిపల్లి సర్పంచ్లు అధికారులు**



**యాలాల మేజర్ న్యూస్:(జనవరి 22)** మండల పరిధిలోని ప్రాజెక్టు జుంటుపల్లి జలాశయంలో మత్స్య సంపద పెంపొందించడమే లక్ష్యంగా జుంటుపల్లి పగిడిపల్లి సర్పంచ్ లు రొయ్య పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రొయ్య పిల్లల విడుదలతో జలాశయంలో మత్స్య సంపద పెరిగి, భవిష్యత్తులో మత్స్యకారులకు మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు..ప్రభుత్వం చేపడుతున్న మత్స్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులకు అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జుంటుపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బోయిని నరేందర్ అగ్రికల్చర్ ఏవో మహేష్ జుంటుపల్లి శ్రీవాణిరమేష్ గౌడ్ పగిడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ జుంటుపల్లి ఉప సర్పంచ్ మొహమ్మద్ అప్పగిరి రాములు తులజప్ప సురేష్ అంజిలప్ప గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డమీది గంగారం గ్రామస్తులు



**ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 22):** మండల పరిధిలోని గడ్డ మీది గంగారం గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య,ఉప సర్పంచ్ గొల్ల మల్లేశం గ్రామస్తులతో కలిసి వికారాబాద్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీఆర?స్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు,మాజీ సర్పంచ్ లు అమర్నాథ్,చంద్రప్ప,వార్డు సభ్యులు ఎలుక పద్మమ్మ మల్లప్ప,కురువ శ్రీకాంత్,దోమ లక్ష్మయ్య,స్వరూప రమేష్, సంగీత శివకుమార్ లు, గ్రామ పెద్దలు బసవరాజ్,పెద్ద బసప్ప దోమ మొగ్గప్ప, వెల్చాల నరసింహులు,బూమని చంద్రయ్య,ఎలుక భద్రప్ప, వెంకటేశం,గొల్ల కృష్ణ,పందరి రాఘవులు,ఆర్.లక్ష్మయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ నెట్ సాంకేతికతను ఉపయోగించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**







**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 22):** విద్యార్థులు ఇంటర్ నెట్( సైన్స్) సాంకేతికతను మంచి పనులకు ఉపయోగించి విద్యా వ్యవస్థ ను బలోపేతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురు వారము వికారాబాద్‌లోని జెడ్పిఎచ్ఎస్ బాలుర పాఠశాలలో జిల్లా కలెక్టర్‌తో వినూత్న కార్యక్రమంపై ప్రత్యేక పరస్పర సమావేశం నిర్వహించారు. సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలోని Robotics in Academics (RiA)కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రియా కార్యక్రమం ద్వారా సోహం అకాడమీ ఇప్పటి వరకు వికారాబాద్ జిల్లాలో 15 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లను విజయవంతంగా పూర్తి చేసింది. వాటిలోంచి 5 పాఠశాలలను ఎంపిక చేసి, ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వినూత్న నమూనాలు (ఇన్నోవేషన్ మోడల్స్) ప్రదర్శించారు. విద్యార్థుల ప్రాజెక్టుల సందర్శన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన Speed Monitoring System for City Roads / Smart Grain Protection System వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నగర రహదారులపై వేగ నియంత్రణతో ప్రమాదాలను తగ్గించే విధానం, అలాగే ధాన్యాన్ని తేమ మరియు పురుగుల నుంచి రక్షించే విధానాన్ని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, వారు రూపొందించిన నమూనాలను పరిశీలించి, వారి సృజనాత్మకతను మరియు ప్రాక్టికల్ అవగాహనను ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, సాంకేతికతను మంచి పనులకు మరియు వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలనే ఉత్సాహాన్ని కలిగించారు. ఈ ప్రత్యేక పరస్పర సమావేశంలో 50 నుంచి 70 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని ఖౌఛ్టౌజీఛిట జీ అచ్ఛిఛ్ఝీరుఖజీఛిట కార్యక్రమం వల్ల తమలో వచ్చిన ఆత్మవిశ్వాసం, జట్టు పని నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, సోహం అకాడమీ ప్రత్యేక అతిథిగోపీ ఉడురు, సోహం అకాడమీ వ్యవస్థాపకులు సహదేవ్ కొమరగిరి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జేశ్వంత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇన్‌ఛార్జీలు మరియు ఇన్నోవేషన్ క్లబ్ విద్యార్థులు హాజరయ్యారు.

## ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 22):** వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా ఎస్ పి స్నేహ మెహర లతో కలిసి ఏంపిడిఓలు, తహసిల్దార్లకు విడియో కాన్ఫరెన్సు సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మ్యానువల్ ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని, అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే వాహనాన్ని సీజ్ చేసి ఫైన్ వేయాలని అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం ఏర్పడుతుందని, ఇసుక అక్రమ రవాణా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్దేశించిన పరిమితులను మించి నదులు, వాగులు, చెరువులు, సముద్ర తీర ప్రాంతాల నుండి ఇసుకను తవ్వి తరలించడం. ఇది పర్యావరణానికి, సమాజానికి మరియు ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. ఆన్లైన్ పర్మిషన్ తో రవాణా జరగాలి, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ, పంచాయతి రాజ్,పోలీస్ ,ట్రాన్స్ పోర్ట్ శాఖల సమన్వయంతో జాయినీట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహర మాట్లాడుతూ అన్ని శాఖ ల సమన్వయము తో ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలన్నారు. ఆన్లైన్ పద్ధతి ద్వార బుక్ చేసుకోవాలని ,పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. అనంతరం స్కూల్స్ లో నిర్మాణం లో ఉన్న టాయిలెట్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తహసిల్దార్లకు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూ భారతి దరకాస్తులను క్లియర్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా ఏ మండలం లో ఎన్ని పెండింగ్ ఉన్నవని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) రాజేశ్వరి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎ డి మైన్స్ సత్యనారాయణ, ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి , డి సెక్షన్ సుపరింటెన్డెంట్ మున్నీర్, ఇ డి ఎం మహమూద్ , తహసిల్దార్లు, ఏం పి డి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- ఇస్మాయిల్ ఖాన్ గూడలో రైతులకు అవగాహన సదస్సు
- తహశిల్దార్ చంద్రశేఖర్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :** భూ భారతి పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టనున్న రీ సర్వే ద్వారా రైతులు, భూ యజమానులకు తమ భూములపై పూర్తి భద్రత లభిస్తుందని తహశిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో విస్తీర్ణాలు, హద్దులు మారిపోవడం వల్ల ఏర్పడుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ రీ సర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జిహెచ?ంసి ఘట్?కేసర్? సర్కిల్?, పోచారం డివిజన్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్? గూడలో గురువారం నాడు రైతులు, భూ యజమానుల కోసం భూ భారతి రీ సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ సర్వే చేపడుతుండటంతో భూముల కొలతలు, హద్దులు ఖచ్చితంగా నమోదు అవుతాయని తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు స్పష్టత లభిస్తుందని వివరించారు. ఈ రీ సర్వే విజయవంతానికి రైతులు పూర్తి సహకారం అందించాలని కోరిన ఆయన, సర్వే సమయంలో అందుబాటులో ఉండి అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. భూ భారతి ద్వారా భూమి యాజమాన్య హక్కులకు మరింత బలమైన భద్రత లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ రాజేందర్, సహకార సంఘం మాజీ చైర్మన్ గొంగళ్ల స్వామి, రెవెన్యూ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞలతో పరిశుభ్రతకు నాంది: జోనల్ కమిషనర్ చంద్రకళ

## -బడంగ్‌పేట్ సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

## -విద్యార్థులకు తడిపొడి చెత్తపై అవగాహన



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22): విద్యార్థులకు పరిశుభ్రతపై చిన్ననాటి నుంచి అవగాహన కల్పిస్తేనే స్వేచ్ఛ నగరం సాధ్యమని జోనల్ కమిషనర్ చంద్రకళ అన్నారు.జిహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాల మేరకు, బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శానిటేషన్ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.సిబ్బందికి సూచనలు, సలహాలు డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ సిబ్బందికి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణపై అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు.ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమని స్పష్టం చేశారు.బడంగ్‌పేట్ సర్కిల్‌లోని పలు డివిజన్లలో పాఠశాల విద్యార్థులకు తడి చెత్తపొడి చెత్త వేరుచేయడం, హోమ్ కంపోస్ట్/వామ్ కంపోస్ట్ విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

డివిజన్ 57 అల్మాస్ గూడ ఆర్క్ స్కూల్.. విద్యార్థులకు తడిపొడి చెత్త, హోమ్ కంపోస్ట్‌పై వివరణ చేశారు.డివిజన్ 58 సిర్లీ హిల్స్ ప్రభుత్వ పాఠశాలలో తడిపొడి చెత్త, వామ్ కంపోస్ట్‌పై అవగాహనతో పాటు ప్రతిజ్ఞ చేయించారు.డివిజన్ 59 జిల్లెలగూడ.. చల్లా లింగారెడ్డి పాఠశాల విద్యార్థులందరికీ వ్యర్థాల నిర్వహణపై వివరమైన శిక్షణ అందించారు.

డివిజన్ 60లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు వామ్ కంపోస్ట్‌పై అవగాహన తోపాటు ప్రమాణం చేశారు. డివిజన్ 61లో బడంగ్‌పేట్ సర్కిల్-16 డీపీఎస్ స్కూల్ తడిపొడి చెత్త వేరుచేయడం, స్వచ్ఛ ఆటోలలో వేయాలన్న సూచనలు చేశారు. డివిజన్ 62 లో బాలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వామ్ కంపోస్ట్‌పై అవగాహనతో ప్రతిజ్ఞ.ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డీఈ అభినయ్ కుమార్, ఏఈ గంగ ప్రసాద్, శానిటేషన్ సీనియర్ అసిస్టెంట్ వి.యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎం.నరసింహ, పర్యావరణ ఇంజనీర్ రాము, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని గోలి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 22) మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి 28 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో గ్రామ సర్పంచ్ జంగమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను గోలి శ్రీనివాస్ రెడ్డి శాలువాలు పూలమాలలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, పర్వతాలు, సాయిలు, రవి తదితరులున్నారు.

## అవగాహన సదస్సును విజయవంతం చేయండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 22 ) నేడు శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పోలేపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలేపల్లి, కొత్త కుంట తండాల గ్రామపంచాయతీ రైతులు ఈ అవగాహన సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల మహిళాసమాఖ్య ఇ.సి సభ్యులకు శిక్షణా కార్యక్రమం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 22): నందిగామ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మహిళా సమాఖ్య ఇ.సి సభ్యులకు రెండురోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్‌పిలు పాల్గొని మహిళా సంఘాల బలోపేతం, పొదుపు, సభ్యత్వాలు, వాటాధనం వసూలు, పంచ సూత్రాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య పాలకవర్గ సభ్యురాండ్లు అపరంజిత, అరుందా , భాగ్య , సీనియర్ సిఆర్‌పిలు మంజుల , శ్వేత , ఏపియం భగవంతు , సీసీలు అరుణ, అనురాధ, అర్చన, రజని, సమాఖ్య ఆపరేటర్ మంజుల, ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు బరిలో పొట్ట ప్రశాంత్

## -ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 22) ःకాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి 14వ వార్డు అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పొట్ట ప్రశాంత్ తెలిపారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కొనగట్టు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని, కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి తాను అండగా ఉన్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో, పార్టీ పెద్దల మద్దతుతో టికెట్ నాకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాదిగ సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని టికెట్ కేటాయించాలని కోరారు. 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యమన్నారు. ఎకొనగట్టు శివాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, డైరెక్టర్ సత్యనారాయణ, నాయకులు బ్యాగరి శ్రీనివాస్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 22) క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం న్యాయవాదులకు క్రీడా పోటీల నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి స్వరూప హాజరై బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండే కార్ యాదిలాల్, కార్యవర్గ సభ్యులతో కలిసి పాల్గొని ఆమె క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని క్రీడలలో గెలుపోటములు సహజమని స్నేహభావంతో క్రీడలలో పాల్గొనాలని ఆమె సూచించారు . ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదులు క్రీడలలో పాల్గొని సత్తా చాటాలని కోరారు. న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ సెక్రటరీ వస్పుల మల్లేష్, క్రీడా కార్యదర్శి ఏ శేఖర్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, కృష్ణయ్య, న్యాయవాదులు గణేష్ గౌడ్, సంతోష్, మల్లేష్, మధు గౌడ్, జగన్ గౌడ్, శివ, శ్రీనివాస్, శ్రీశైలం, ఆమనగల్లు జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు భూసార పరీక్షలు గురించి తెలుసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 22) ःవిద్యార్థులు భూసార పరీక్షలు గురించి తెలుసుకోవాలని రంగారెడ్డి జిల్లా క్రీడ శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీఫ్, పి.హిమబిందు తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యం, సారవంతమైన భూమిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు నేల ఆరోగ్యం, పంట ఉత్పాదకతలో దారి ప్రాంత గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. నేల పోషకాలు నేల సంతానోత్పత్తి నిర్వహణ భూసార పరీక్షలపై విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు వ్యవసాయం, అనుబంధ రంగాలపై అసక్తిని ప్రోత్సహించడం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్లలో ఏవో శంకర్‌లాల్, ఉపాధ్యాయులు మహేశ్వర్‌రావు, వినోద్‌కుమార్, విద్యార్థులు ఉన్నారు.

# జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభకు ఆర్థిక చేయూత

## గణేష్ సేన కార్యక్రమానికి రూ.2 లక్షల చెక్కు అందజేత



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22):మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్‌ఎంసీ పరిధిలోని బాలాపూర్‌లో ఈనెల 24వ తేదీన గణేష్ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ' కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు రూ.2 లక్షల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సభను బాలాపూర్‌లోని శివాజీ చౌక్ వద్ద నిర్వహించనున్నారు.సభ లక్ష్యాన్ని వివరించిన నిర్వాహకులు

ఈ సందర్భంగా సభ నిర్వాహకులు మాట్లాడుతూ అక్రమంగా నివసిస్తున్నారని ఆరోపణలున్న బంగ్లాదేశ్, రోహింగ్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేసి తిరిగి పంపాలనే డిమాండ్‌తో ఈ ధర్మ రక్షణ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, చట్టసమ్మత చర్యలకు మద్దతు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. వివిధ పార్టీలకతీతంగా నాయకులందరూ పాల్గొనాలని గణేష్ సేన, బాలాపూర్ గ్రామస్తులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు టేకుల శశిధర్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కోలన్ కృష్ణ రెడ్డి, కళ్ళెం లక్ష్మారెడ్డి, గౌరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, ఇక్కే శ్రీను, రావుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ కింద పడి ఓ కార్మికుడు మృతి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 22)**: లారీపై ఉన్న కార్మికుడు కింద పడడం అదే లారీ ఆ కార్మికులపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపిన వివరాలు... నపరాతి లోడు లారీ( టీఎస్ 34 టిబి 4340) లోడుతో వెళ్తూ గౌతపూర్ సమీపంలో కార్మికులను అన్లోడ్ చేయడానికి ఎక్కించుకొని వెళ్లే క్రమంలో తాండూరు గౌతపూర్ రోడ్డు మార్గంలో లారీ డ్రైవర్ సడన్‌బ్రేక్ బ్రేక్ వేయడంతో లారీపై ఉన్న అమాలి కార్మికుడు వడ్డే లక్ష్మప్ప (32) కింద పడడంతో లారీ డ్రైవర్ చూసుకోక ఆ వ్యక్తిపై లారీ పోవడంతో కార్మికుడు లక్ష్మప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి వడ్డే బక్కప్ప ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొని మృతుడు లక్ష్మప్ప శవాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు. లారీని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

## పచ్చని చెట్లపై గొడ్డలి పెట్టు..!







**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 22)**: మనిషి అత్యంత నిర్దాక్షిణ్యంగా చేస్తున్న పనుల్లో ఒకటి చెట్లను నరికి వేయడమే. అభివృద్ధి పనులకు అడ్డొస్తున్నాయన్న కారణంతో వేలాది చెట్లను కొట్టివేయడం పరిపాటిగా మారింది. ఒకవైపు హరితహారం కింద ప్రభుత్వం చెట్లను పెంచుతూ పచ్చదనాన్ని విస్తరిస్తుంటే, మరోవైపు కొందరు తమకు అడ్డుగా ఉన్నాయన్న పేరుతో అక్రమంగా చెట్లను నరికివేస్తున్నారు. మేడ్చల్ డివిజన్ పరిధిలోని అత్వెల్లి గ్రామం అంకాపూర్ దాబా వద్ద దాదాపు 20 భారీ వృక్షాలు బాదం, వేప, మామిడి వంటి చెట్లు ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై శ్రీవాణి ఫారెస్ట్ ఆఫీసర్ స్పందిస్తూ, అత్వెల్లి అంకాపూర్ దాబా వద్ద చెట్లు నరికిన ఘటనపై స్థానికుల ఫిర్యాదు మేరకు అక్కడికి వెళ్లి పరిశీలన చేపట్టామని తెలిపారు. అవసరమైన అనుమతులు తీసుకున్నారా లేదా అన్నది నిర్ధారించి, అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రయాణాల పట్ల ప్రజలు నిబద్ధత పాటించాలి

- **ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్**

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 22 ):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పోలీస్ స్టేషన్ ఎస్సై వి.రమేష్ కుమార్ అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా మాసిక కార్యక్రమాలులో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చలానాలు విధించడంపై కాకుండా ప్రజల్లో అవగాహన పెంచే దిశగా కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కార్యక్రమాల నిర్వహణలో భాగంగా, కుల్కచర్ల పరిధిలోని సంతలు, షాపులు, కిరాణా దుకాణాలలో ప్రజలు, వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తదితర పార్టీలకు చెందిన నాయకులు ఎల్పటి అశోక్ కుమార్,రాందాస్ నాయక్, సలీం, యాదయ్య తదితరలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్ ఈ అవగాహన కార్యక్రమంలో ఈ-చలానాలు





విధించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, వాటికి ప్రధాన కారణాలు ఏమిటి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలు, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలు ఎలా కాపాడుకోవచ్చో ప్రజలకు స్పష్టంగా వివరించారు. పలు గ్రామాల ప్రజలు ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కలిగించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా కుల్కచర్ల పోలీసులు చేపడుతున్న ఈ చర్యలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు రమేష్, అంజనేయులు,ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్..!

- **‘డబ్బులుంటేనే టికెట్’ వ్యాఖ్యలతో ఉద్యమకారుల్ని దూరం చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**
- **ఉద్యమకారుల వలసతో మూడుచింతలపల్లిలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ**
- **11, 12వ వార్డుల్లో కాంగ్రెస్ బలం**
- **మారుతున్న రాజకీయ సమీకరణలు**



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 22)**: మూడు చింతలపల్లి మున్సిపాలిటీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలతో అసంతృప్తికి గురైన తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ బాట పట్టడంతో బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీ చైర్మన్ పదవిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతుండగా, గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ, 12వ వార్డులకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొన్నాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మ్యాడబోయిన వెంకటేష్‌తో పాటు ఆయన అనుచరులు, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

**ఉద్యమకారుల ఆవేదన:** ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ,.. తెలంగాణ ఉద్యమం కోసం రక్తం చిందించిన కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులై ఉండటం మాత్రమే సరిపోదని, డబ్బులుంటేనే పార్టీలో కొనసాగాలని నాయకుల నుంచి హెచ్చరికలు వస్తున్నాయని ఆరోపించారు. పార్టీలో కొందరు ఒక వర్గంగా మారి బీఆర్ఎస్‌కు నష్టం కలిగిస్తున్నారని, ఈ పరిస్థితుల నేపథ్యంలో త్వరలోనే మరికొందరు నాయకులు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ హామీ:**

మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ, 12వ వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టి.జి.ఎం.ఆర్.ఈ.ఐ.ఎస్. అడ్మిషన్ల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ సోసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకోసం విడుదల చేసిన పోస్టర్‌ను ఆయన జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో టిజిఎంఆర్‌ఈఐఎస్ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. సోసైటీ విద్యార్థులు సాధించిన ముఖ్యమైన ఫలితాలుగా,ఎస్సెస్సీ పరీక్షల్లో 97శాతం, ఇంటర్మీడియేట్‌లో 88శాతం ఫలితాలు సాధించడంతోపాటు 38 మంది విద్యార్థులు ఐఐటి సీట్లు,39 మంది ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు,11 మంది సి.ఏ./సి.ఎం.ఏ.సీట్లు, 14 బంది లాసెట్ /క్లాట్ సీట్లు,1417 మంది ఈఏఎంసెట్ సీట్లను సాధించినట్లు ఆయన చెప్పారు. పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడంవల్ల ఈ స్థాయి ఫలితాలను సాధించేందుకు తగిన సాధ్యం అయిందని అధికారులు తెలిపారు. టిజిఎంఆర్‌ఈఐఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య,పుస్తకాలు,వసతి,భోజన,ఆరోగ్య సౌకర్యాలు అందించడబడుతున్నాయని, ఇంగ్లీషు,ఉర్దూ మాధ్యమాల్లో విలువధారిత విద్యను బాలురు,బాలికలకు వేర్వేరు క్యాంపస్‌లలో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో 205 పాఠశాలు,జూనియర్ కళాశాలలద్వారా విద్యాసేవలు అందుతున్నాయని రాష్ట మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ముందుకువచ్చి ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలన, దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జి. జితేందర్‌రెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, ఆర్.సి.ఓ. జవ్వాద్, తాజుద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ సభకు ఉపాధ్యాయ వర్గాల సంపూర్ణ మద్దతు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22):భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు.ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి శ్రీరాములు హాజరై, వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా కలిసి ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సభకు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ధర్మ పరిరక్షణ, సామాజిక బాధ్యత అంశాలపై చర్చిస్తూ, సభకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ నడికడ యాదగిరి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రేసు నరసింహారెడ్డి, తీగల సురేందర్ రెడ్డి, కుంటి భాస్కర్, సైదులు, మల్లేష్, భువనచందర్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ధర్మ రక్షణ సభకు అన్ని వర్గాల నుంచి వస్తున్న మద్దతుతో బాలాపూర్‌లో నిర్వహించనున్న కార్యక్రమం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

### ఎఐసిసి జాతీయ కో-ఆర్డినేటర్ పివి రవిశేఖర్‌రెడ్డి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బేగంపేట ఫ్లై ఓవర్‌పై అకస్మాత్తుగా కారు బోల్తా పడింది. దాంతో ట్రాఫిక్ కిలోమీటర్ల మేర నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటుగా వెలుతున్న ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రవిశేఖర్‌రెడ్డి కారును తొలగించడంలో పోలీసు సిబ్బందికి సహకరించారు. కారును నెట్టి రోడ్డు పక్కకు నెట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. తరువాత పోలీస్ సిబ్బంది క్రేన్ సహకారముతో కారును అక్కడ నుంచి తరలించారు. ముఖ్య కారణం ఫ్లై ఓవర్‌ను విస్తరించి వెడల్పు చెయ్యడముతో పక్కన ఉన్న డివైడర్ చిన్నగా వుండటంతో చీకటి వేలల్లో కనిపించక పోవడంతో ఇలా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో కూడా తరచు ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాల, ఇంకా డివైడర్ కనిపించే విధంగా అక్కడ స్పీడ్ బ్రేకర్స్, డివైడర్ ఎత్తుచేసి హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రమాదాలు నివారించవచ్చని రవిశేఖర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా తక్షణమే చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించి వాహనదారులకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలుగకుండా చూడాలని అక్కడ ఉన్న పోలీసు సిబ్బందికి రవిశేఖర్‌రెడ్డి సూచించారు.

## కవయిత్రి చిల్లర భవానిదేవికి 28న సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రసమయి(డా.ఎంకే రాము), సుశీలానారాయణరెడ్డి ట్రస్ట్ (సి.గంగ) సంయుక్తంగా సాహితీ వేడుకను నిర్వహి స్తున్నారు జనవరి 28న. సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం నిర్వహి స్తున్నారు.ప్రముఖ కవయిత్రి చిల్లర భవాని దేవికి సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నారు. హిమాచల్ ప్రదేశ్ పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి, ఎం.నరసింహప్ప (ఐఆర్ఎస్), డా.జర్రు చెన్నయ్య పాల్గొంటున్నారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందిస్తున్నారు. సినారె గానవైభవం-శీర్షికన సినారె రాసిన సినిమా పాటల విభావరిని నిర్వహిస్తున్నారు. గురు డా.కే.రామాచారి ఆధ్వర్యంలో ఈ పాటల కార్యక్రమం ఉంటుంది.రసమయి వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఎంకే రాము ఈమేరకు ఈ వివరాలను తెలిపారు.

## ప్రభుత్వభూమిని అన్యాక్రాంతం కాకుండ అరికట్టాలని తహసీల్దార్‌కు వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 22): నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారు సర్వే నెంబర్ 131లో ఎకరా 26 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున అట్టి ప్రభుత్వభూమిని ఆక్రమణల నుండి పరిరక్షించాలని కోరుతూ గురువారం గ్రామ సర్పంచ్ గోవు అంజమ్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతి ఉపసర్పంచ్, పాలకవర్గసభ్యులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 131లోని ఒక ఎకరా 26 గుంటల ప్రభుత్వ భూమిని పక్కనే ఉన్న డిఎల్ఎఫ్ వెంచర్ వారు ఆక్రమించుకొని అందులో ఓవర్‌హెడ్ ట్యాంకు పంప్ హౌజ్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. తమ గ్రామపంచాయతి శివారు గ్రామమైన సలివేంద్రగూడలో ప్రజల అవసరాలకు వినియోగించడానికి , స్మశానవాటిక నిర్మించడానికి ప్రభుత్వభూమి అందుబాటులో లేదని వాపోయారు. తమ గ్రామపంచాయతి అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన వెంచర్ నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండ చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌కు విన్నపించారు. వినతిపత్రం అందజేసినవారిలో సర్పంచ్ గోవు అంజమ్మ, ఉపసర్పంచ్ జింకల బసవయ్య, వార్డుసభ్యులు జింకల రామచందర్, తోట అవినాష్, ముచ్చర్ల శ్రీరాములు, చందు, సత్యం, గోవు రవి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## నేడు కార్వాన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "సామూహిక అక్షరాభ్యాసం" ఉత్సాహం- పోల రాజేశ్వరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వసంత పంచమి ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 8.30 గంటలకు కార్వాన్ బైపాస్ రోడ్డు గిర్కాపల్లి ఎస్.డి.ఏ.గార్డెన్ ప్రక్కనగల కార్వాన్ శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస"ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సరస్వతీ జ్ఞాన యజ్ఞం పురోహితులచే ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. బాసరలోగల చారిత్రాత్మకమైన శ్రీ సరస్వతిదేవి అమ్మవారివద్ద ప్రత్యేకంగా పూజ చేయించిన కుంకుమ,సరస్వతీ మాత చిత్రపటం అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు అందజేయబడుతుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు మీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించునేందుకు అధిక సంఖ్యలో పాల్గొని,ఉత్సవాన్ని జయప్రదం చేయాలంటూ పాఠశాల కమిటీ సభ్యులు,ప్రధానాచార్యులను సాదారంగా ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వరి కోరారు.

# బాలాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ఆరోగ్య బాధితులకు ఆర్థిక భరోసా ప్రజాసేవే కాంగ్రెస్ లక్ష్యం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22): మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై, బాధితులకు చెక్కులను అందజేశారు.బడంగ్‌పేట్‌కు చెందిన దార్ల బాబయ్య, గౌర కృష్ణ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందగా, వారి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వరుసగా రూ.50,000/- రూ.60,000/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఆ మేరకు చెక్కులను బాధితులకు అందజేశారు.ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తోందినీ,ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతోందని ఆమె తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, టేకుల శశిధర్ రెడ్డి, గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, బద్దం రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల కృతజ్ఞతలు సకాలంలో ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి, నాయకులకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు మరింత మందికి చేరాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

### భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : సీఐ పవన్ కుమార్ రెడ్డి

మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 22)... ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలోని ప్లాట్స్ 83.84.-92.93. నంబర్ గల ప్లాట్లను నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జా చేసేందుకు ప్రవేశించి ప్లాట్లకున్న ఫ్రీ కాస్ట్ వాళ్లను పగలగొట్టి చెట్లను నరికి సెక్యూరిటీ గార్డును బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్టు తెలిసింది పోలీసులు అక్కడికెళ్లి విచారణ చేపట్టగా గూడూరు రాజశేఖర్ గోరకొండ ఆంజనేయులు ప్రొద్దుటూరు పాండు ప్రశాంత్ నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జాకు పాల్పడి సెక్యూరిటీ గార్డును బెదిరించి చెట్లు నరికేసినట్లు తెలిసింది దాంతో క్రైమ్ నెంబర్ 33/2026 కేసు నమోదు చేసి ఏ వన్ గూడూరు రాజశేఖర్ కోరుకొండ ఆంజనేయులు ఏ టు ముద్దాయిలుగా గుర్తించి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు మిగతా ఇద్దరు పరారీలో ఉండడంతో వారి పైన కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీసులు సిఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
23 జనవరి 2026

# ఓటే ప్రజాస్వామ్యానికి పునాది

- ఉద్యోగులే ఓటర్ల చైతన్య దూతలు
- 18 ఏళ్లు నిండితే ఓటరు నమోదు తప్పనిసరి
- ప్రతి ఎన్నికలో ఓటు వినియోగమే బాధ్యత

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 22):** జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి ఓటర్ల చైతన్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఓటర్ నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై ఉద్యోగులు రంగోలి కార్యక్రమం నిర్వహించి





ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించారు. అలాగే మహిళలు, పురుషులకు చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటల పోటీలు నిర్వహించి ఓటర్ల చైతన్యంపై ఆసక్తి పెంపొందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,.. మేడ్చల్ జిల్లాలో ప్రతి ఉద్యోగి ఓటర్ల చైతన్య కార్యక్రమాల్లో ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలో తమ ఓటును ఆయుధంలా వినియోగించి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వినియోగించుకునేలా సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎం. సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఝాన్సీ రాణి, జిల్లా క్రీడలు మరియు యువజన శాఖ అధికారి వై. దామోదర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో లోక కళ్యాణార్థం అతిరుద్ర మహా యజ్ఞం




**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 22):** వికారాబాద్ పట్టణ ఆధ్యాత్మిక చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఆధ్యాత్మిక సేవా మండలి గంగవరం ఆధ్వర్యంలో, శ్రీ బాల మార్తాండ మహారాజ్ దివ్య పర్యవేక్షణలో అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహ మహోత్సవం శత చండి రాజశ్యామల యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఏడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలుజనవరి 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్థానిక చిగుళ్లపల్లి గ్రౌండ్‌లో ఈ మహా యజ్ఞాలు జరగనున్నాయి. లోక కళ్యాణం, సమాజ శాంతి దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పిస్తూ ఈ క్రతువును నిర్వహిస్తున్నారు. పరమశివుని అనుగ్రహం కోసం అత్యంత శక్తివంతమైన రుద్ర పారాయణలు, హోమాలు నిర్వహించబడతాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం వందలాది మంది రుత్విక్కులచే చండీ సప్తశతి పారాయణలు జరుగుతాయి. ఈ మహా యజ్ఞం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని ఎటువంటి రాజకీయ పార్టీల రంగు లేకుండా, కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో నిర్వహిస్తున్నారు. భక్తి భావం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సప్తాహంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆ దైవ ఆశీస్సులు పొందాలని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# రూ. 10లక్షలతో తింసాన్‌పల్లిలో డ్వాక్ర భవనంకు భూమి పూజ చేసిన సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 22):** పెద్దేముల్ మండల తింసాన్‌పల్లి గ్రామ పంచాయతిలో రూ. 10లక్షలతో నూతనంగా నిర్మించునున్న డ్వాక్ర భవ నంకు గురువారం గ్రామ సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ భూమి పూజ చేశారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు ఎండీ అనీఫ్, ఉపాధ్యక్షుడు పల్లె రవి, ఏఈ వినోద్, పంచాయతి కార్యదర్శి రషీద్ పాషా,వార్డు సభ్యులు జోగు కృష్ణ, స్కూల్ మంజుల, వివోఏ కృష్ణ, గ్రామ పెద్దలు గోల్ల వెంకటయ్య, శాంతప్ప, పల్లె రాములు, శ్రీనివాస్, ఈశ్వర్, విజయ్, కారోబార్‌కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

